# అమ్మ ఋణం తీర్చుకోలేనిది

- అమ్మ పేరు తో ఒక మొక్క నాటండి
- ఎర్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జగన్ మోహన్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 3 / అక్షరం న్యూస్ –:
శనివారం కొత్తగూడెం కార్పోరేషన్ 12 వ వార్డు లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన ఎర్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జగన్ మోహన్ వారి అమ్మ లక్ష్మీ కుమారి పేరు తో ఒక మొక్కను నాటి "జీవితాంతం తల్లిని భుజాల మీద వేసుకుని తిరిగి సేవ చేసిన ఆమె మనల్ని ఈ లోకం లోకి తీసుకుని రావడానికి ప్రసవం సమయంలో అనుభవించిన చిన్న నొప్పి యొక్క ఋణం కూడా తీర్చుకోలేము" అని ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పారు అని అన్నారు.

అలాంటి అమ్మ పేరుతో ఒక మొక్క నాటి దానిని పరిరక్షిస్తే దాని వల్ల లబ్ది పొందిన వారి దీవెనలు ఆమె ఖాతాలో పుణ్యాలు చేర్చిన వారమౌతాం అని అన్నారు. ఈ సందర్భంగా మొక్కల వెంకటయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు మూలాధారం చెట్లు అని అన్నారు .అలాంటి ఒక చెట్టును అమ్మ పేరు తో నాటి పర్యావరణ పరిరక్షణ చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో మోడ్రన్ ఇఖ్రా స్కూల్ మొదటి నుంచి ముందుందని అన్నారు. ప్రతి విద్యార్థి మరియు టీచర్లు మీ మీ అమ్మల పేరుతో మొక్కలు నాటి స్వచ్ఛమైన గాలి పొందడానికి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, సౌమ్య , ఈశ్వర్ టీచర్లు లక్ష్మీ ప్రసన్న, రుబీనా, నసరత్, సల్మా, ఖాజా , ఎన్విరాన్మెంటల్ స్టూడెంట్ మురారి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మహిళల భద్రతపై షీటీం అవగాహన కార్యక్రమం.




సంగారెడ్డి జిల్లా/మనూర్/అక్టోబర్ 3/అక్షరం న్యూస్ :
మనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో శనివారం సంగారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, నా రాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ రెడ్డి ఆ దేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సం దర్భంగా నారాయణఖేడ్ డివిజన్ షీ టీమ్ ఇన్‌చార్జి ఏ ఎస్ఐ తులసిరాం విద్యార్థులకు మహిళల రక్షణ, బాల ల భద్రత, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. మహిళలకు ఉన్న హక్కులు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే వేధింపులు తదితర అంశాలపై ప్రతి ఒక్కరూఅవగాహన కలిగిఉండాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యం లో విద్యార్థులు, యువత మరింత అప్రమత్తంగా ఉండా లని సూచించారు. ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, ఆన్ లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, సైబర్ వేధింపులు, అనుమానాస్పద లింకులు, మోసపూరిత ఫోన్ కాల్స్ వంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉం డాలని తెలిపారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివ రాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు పంచుకోవద్దని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీసు ల సహాయం కోసం100,112, సైబర్ నేరాలకు సంబం ధించి1930, బాలల సహాయం కోసం1098 నంబర్లను సంప్రదించాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా షీ టీమ్ సేవలు అవసరమైన వారు 8712656772 నంబర్‌కు స మాచారం అందించవచ్చని తెలిపారు.మహిళలు, బాలలపై ఎలాంటి వేధింపులు జరిగినా భయపడకుండా సం బంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమ స్యలను దాచిపెట్టడం వల్ల నేరాలకు మరింత అవకాశం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని తమతో పాటు తోటి వారికి కూడా భద్రతపై అవగాహన కల్పించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుల్ చాంగు బాయి, మహిళా పోలీస్ సిబ్బంది లత, బాలల సంక్షేమ కమిటీశాఖకుచెందిన నర్సింలు, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు రూ.1.10 లక్షల దీపావళి బోనస్

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 3 పెద్దపల్లి జిల్లా లక్షణ న్యూస్: సింగరేణి కాలరీస్ కంపెనీతో పాటు కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు 2025--26 ఆర్థిక సంవత్సరానికి పనితీరు ఆధారిత ప్రోత్సాహకం (పీఎల్ఆర్)గా రూ. 1,10,250 చెల్లించాలని నిర్ణయించారు. కోల్‌కతాలో శనివారం కోల్ ఇండియా ప్రధాన కార్యాలయంలో యాజమాన్యం, కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ మొత్తం పనితీరును పరిగణనలోకి తీసుకుని అర్హత కలిగిన నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ప్రోరేటా ప్రాతిపదికన రూ. 1,10,250 చెల్లించేందుకు అంగీకరించారు. ఈ మొత్తాన్ని అక్టోబర్ 15వ తేదీలోగా చెల్లించాలని నిర్ణయించారు. అయితే సింగరేణి ఉద్యోగులకు చెల్లింపు తేదీని సంస్థ యాజమాన్యం నిర్ణయించుకోవచ్చని సమావేశంలో స్పష్టం చేశారు.సమావేశానికి ఏఐటీయూసీ ప్రతినిధి రమేంద్రకుమార్ ఆరోగ్య కారణాలతో హాజరు కాలేకపోవడంతో ఆయన తరఫున లఖన్‌లాల్ మహతో పాల్గొన్నారు. బీఎంఎస్ తరఫున కె.లక్ష్మారెడ్డి, హెచ్ఎంఎస్ తరఫున హర్భజన్‌సింగ్ సిద్ధూ, సీఐటీయూ తరఫున డి.డి.రామానందన్ తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 815 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 850 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా లక్ష్యాలను సాధించేందుకు ఉద్యోగులందరూ కృషి చేయాలని కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులు పిలుపునివ్వాలని సమావేశంలో నిర్ణయించారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తల్లాడ మండలం పినపాక గ్రామంలో 79 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 3 (అక్షరం న్యూస్)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం తల్లాడ మండలం పిన్నపాక గ్రామంలో మంత్రి 79 మంది లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి తో కలిసి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8,21,000 కోట్ల అప్పుల్లోకి నెట్టివేశారని, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీగా నిధులు వృధా చేశారని విమర్శించారు. పేదవారికి ఇళ్లు ఇవ్వాలన్న ఆలోచన గత ప్రభుత్వానికి రాలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ఇందులో ఇప్పటికే దాదాపు 2,25,000 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి శరవేగంగా పూర్తవుతున్నాయని వివరించారు. రెండవ విడతలో మరో 2.5 లక్షల ఇళ్లను అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పిన్నపాక గ్రామంలో 79 మంది అర్హులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తున్నామని, వీటిలో ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఇతర సోదరీమణులు ఉన్నారని తెలిపారు.డ్వాక్రా మహిళలకు రూ. 70,000 కోట్ల మేర సున్నా వడ్డీ రుణాలు అందించడం జరిగిందని, రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేయడంతో పాటు రైతు భరోసా, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్ (200 యూనిట్ల వరకు), రేషన్ కార్డుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. రాబోయే రెండున్నర సంవత్సరాల పాలనలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని, పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల తోపాటు, స్థలాలు లేనివారికి స్థలాల పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేశామన్నారు. సర్వే చేసి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూర్చుతామన్నారు.

కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంతోనే పేదల అభ్యున్నతి, సంక్షేమం సాధ్యమని అన్నారు. రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. పిన్నపాక గ్రామానికి మొదటి విడత కింద 25 ఇళ్లను కేటాయించి, ఒక్కో ఇంటికి రూ . 5 లక్షల సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. స్థలాలు లేక ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలను గుర్తించి నేడు 79 మంది అర్హులకు ప్లాట్ల పట్టాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

మహిళలకు అత్యున్నత గౌరవం ఇస్తూ, డిజిటల్ రేషన్ కార్డులను కుటుంబ యజమానులైన మహిళల పేరిటే అందజేస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ . 10 లక్షల ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ, ధాన్యానికి బోనస్ వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలవుతున్నాయని అన్నారు.



ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పినపాక గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు, ఆర్ ఐ మహమ్మద్ నసీమ్,

పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక జ్ఞాపకాల సందడి






- పాత అనుభవాలతో ప్రస్తుత విద్యార్థులకు దిశానిర్దేశం
- కళాశాల అభివృద్ధికి సహకరిస్తామన్న పూర్వ విద్యార్థులు

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 3 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో 2001 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులు హాజరై పూర్వ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. 2001 బ్యాచ్‌కు చెందిన 21 మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

### నాటి జ్ఞాపకాలు.. నేటి అనుభవాలు

పూర్వ విద్యార్థులు తమ కళాశాల విద్యాభ్యాసం నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, అప్పటి అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత, ఉపాధి అవకాశాలు, ఉన్నత విద్య, వృత్తిపరమైన అవకాశాలపై విద్యార్థులతో పరస్పర చర్చలు జరిపారు.

### కళాశాల అభివృద్ధికి సహకారం

కళాశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థులు తాము విద్యాభ్యాసం చేసిన కళాశాలను సందర్శించి, ప్రస్తుత విద్యార్థులతో అనుభవాలను పంచుకోవడం స్ఫూర్తిదాయకమని అసోసియేట్ డీన్ పేర్కొన్నారు. పూర్వ, ప్రస్తుత విద్యార్థుల మధ్య నిరంతర సంబంధాలు కళాశాల అభివృద్ధికి మరింత దోహదపడతాయని తెలిపారు.

కార్యక్రమంలో అధ్యాపకులు, 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళనం కళాశాలతో పూర్వ విద్యార్థులకు ఉన్న అనుబంధాన్ని, నాటి మధుర జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసేలా సాగింది.

# తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనకు కంచనపల్లి భజన బృందం

జనగామ జిల్లా రఘునాథపల్లి(అక్షరం న్యూస్ )అక్టోబర్ 03:
తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తనలో రఘునాథపల్లి మండలం లో ని కంచనపల్లి శ్రీరామదాసు భజన మండలి అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో భజన బృందం సభ్యులు పాల్గొననున్నారు. కంచనపల్లి శ్రీభకాంజయ దేవస్థానం ఆధ్వర్యంలో గురువులు శ్రీశ్రీ బ్రహ్మశ్రీ నాగుల నాగేశ్వరరావు స్వామివారి మార్గదర్శకత్వంలో ఈనెల 6న మంగళవారం రోజున తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనడం తమకు లభించిన గొప్ప ఆధ్యాత్మిక అవకాశమని అన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం భజన బృందం సభ్యులు, వారి కుటుంభాలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈఅవకాశం కల్పించిన ప్రోగామ్ అసిస్టెంట్ హన్మకొండ కృష్ణమూర్తి స్వామికి శ్రీరామదాసు భజన మండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భజన బృందం సభ్యులు జి.కరుణాకర్, కే. మ హేందర్, బి. రాఘవేంద్రచారి, బి. ఉపేంద్రాచారి, పి. బిక్షపతి జి. శ్రీను, హెచ్. శ్రీనివాస్, కే. మిట్టాజీ, టి. సందీప్, డి. చంద్రశేఖర్, వై.రమేష్, కే. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలి

**•ఎంపీడీఓ: తాహెరా బేగం.**





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 3/అక్షరంన్యూస్:

ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగాఅభివృద్ధి పనులను చేపట్టాలని ఎంపీడీఓ తాహెరా బే గం అధికారులను ఆదేశించారు. శనివారంఎల్లారెడ్డి మం డల కేంద్రంలోని సోమిర్యాగడి తండా గ్రామంలో ఎంపీడీ ఓ అధికారులతో కలిసి పర్యటించారు. గ్రామపంచాయ తీని సందర్శించి, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి ప నులను,నీటి నిల్వ చెరువు పనులను పరిశీలించి, ప్రభు త్వ మార్గదర్శకాలకు, నిబంధనలకు అనుగుణంగా పను లు చేపట్టాలని, నిర్దేశిత ప్రమాణాలను పూర్తిగా పాటించే లా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.పనికి సంబంధించిన పూర్తి మొత్తాన్ని పొం దే విధంగా పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అధి కారులను ఆదేశించారు.అనంతరం జలసిరి పనుల లో భాగంగా 10 కుటుంబాలకు మ్యాజిక్ సోక్‌పిట్ల నిర్మాణా నికి కొలతలను గుర్తించారు.వర్షపు నీటిని భూమిలో కి ఇంకేలా చేసి భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా వీటిని నిర్మించాలని,ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే నీ టి కొరతను ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.అంగన్‌వాడీ కేం ద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించి,వారి వి ద్యా,ఆరోగ్య పరిస్థితులను అంగన్వాడి నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో నిల్వ ఉ న్న సరుకులను పరిశీలించి, రికార్డుల ప్రకారం సరుకుల నిర్వహణ, నాణ్యత, సక్రమ వినియోగంపై సూచనలను అందించారు.ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యా ర్థులతో మాట్లాడారు.పాఠశాలలో విద్యార్థులకు అందు తున్న విద్యా, పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. వి ద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్య త పాటించాలని, పరిశుభ్రతతో పాటు,మెనూ ప్రకారం వి ద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు ఈ కా ర్యక్రమంలో ఏపీఓ, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి తది తరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన అన్నదమ్ములు

**•అన్నకు ఎంబిబిఎస్ సీటు, తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం.**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /అక్టోబర్ 3/ అక్షరం న్యూస్: ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరు సత్తా చాటారు.ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని హాజీపూర్ తం డా గ్రామానికి చెందిన అన్నదమ్ములు తమ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారు.సభావత్ రమేష్ పెద్ద కు మారుడు ఎంబిబిఎస్ లోసీటు సంపాదించగా,చిన్న కు మారుడు కేంద్ర వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించా డు.అన్నదమ్ముల విజయంపై సర్పంచ్ రతన్ నాయక్ ఆ ధ్వర్యంలో ఇద్దరు అన్నదమ్ములను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శి జిపిఓ ఉపసర్పంచ్ శ్రీరాములు, వార్డు మెంబర్లు నరే ష్, రవి, తండావాసులు కిషన్, దేవిసింగ్, మహిపాల్, ర మేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**మంచిర్యాల జోన్ లో పోలీసుల నాకాబంది.**

మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 3/ అక్షరం న్యూస్ -:

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ పర్యవేక్షణలో మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ఏకకాలంలో ఆకస్మిక నాకాబంది నిర్వహించి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు.అక్రమ రవాణా, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టడం, అనుమానిత వ్యక్తులు మరియు వాహనాలను గుర్తించడం, దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలను నియంత్రించడం, అవాంఛనీయ సంఘటనలను నివారించడం ప్రధాన లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు.నాకాబంది సమయంలో అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను ఆపి సమగ్రంగా తనిఖీ చేశారు.వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్,పొల్యూషన్ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు.డ్రంక్ అండ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, సరైన వాహన పత్రాలు లేకుండా ప్రయాణించడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి,జరిమానాలు విధించారు. వాహనదారులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా వాహనదారుల వివరాలు,వారు ప్రయాణిస్తున్న గమ్యం,వాహనాల్లో ఉన్న వ్యక్తుల వివరాలను కూడా పోలీసులు పరిశీలించారు. మంచిర్యాల జోన్‌లో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ఇలాంటి నాకాబంది, వాహన తనిఖీలను రాబోయే రోజుల్లో కూడా మరింత కఠినంగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని మంచిర్యాల జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులపై తల్లిదండ్రుల ఆందోళన







**•ఫీజులు, ఇతర చార్జీలపై స్పష్టత ఇవ్వాలంటున్న తల్లిదండ్రులు**

**•ఉపాధ్యాయుల అర్హతలు, మౌలిక వసతులపై అధికారుల తనిఖీలకు డిమాండ్**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 3 / అక్షరం న్యూస్ :పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆశకు అనుగుణంగా పాఠశాలలు పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అశ్వారావుపేటలో పలువురు తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాం, రవాణా, ఇతర కార్యకలాపాల పేరుతో వసూలు చేస్తున్న మొత్తాలపై స్పష్టత ఉండాలని వారు పేర్కొంటున్నారు. ఏ ఫీజు ఎందుకు వసూలు చేస్తున్నారు, సంబంధిత నిబంధనలు ఏమిటనే అంశాలపై అధికారులు పరిశీలన చేయాలని కోరుతున్నారు.

### ఉపాధ్యాయుల అర్హతలపై పరిశీలన

విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు అవసరమైన విద్యార్హతలు, శిక్షణ, అనుభవం ఉన్నాయా అనే అంశాలపై కూడా విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అర్హతలు, శిక్షణ, నియామక వివరాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని వారు అంటున్నారు.

### మౌలిక వసతులపై దృష్టి

పాఠశాల భవనాలు, తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యార్థుల భద్రత, అగ్నిమాపక భద్రత, రవాణా వాహనాల నిర్వహణ వంటి అంశాల్లో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలయ్యేలా చూడాలని కోరుతున్నారు.

### క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలి

ప్రైవేట్ పాఠశాలల అనుమతులు, ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల అర్హతలు, మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఫిర్యాదులు వచ్చిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు తనిఖీల వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుతున్నారు.

### విద్యార్థుల ప్రయోజనాలే ప్రాధాన్యం

తమ పిల్లలకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని భరిస్తున్నారని, వారి నమ్మకాన్ని పాఠశాలల యాజమాన్యాలు నిలబెట్టుకోవాలని పలువురు కోరుతున్నారు. అశ్వారావుపేటలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వసూళ్లలో పారదర్శకత, ఉపాధ్యాయుల అర్హతలు, మౌలిక వసతులు, విద్యార్థుల భద్రత వంటి అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.విద్యార్థుల భవిష్యత్తు, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు గ్రామాల్లో ముమ్మర ప్రచారం






**•ఇంటింటికీ చేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు**

**•అర్హులైన పట్టభద్రులు నమోదు చేసుకోవాలంటూ అవగాహన**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 3 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు సంబంధించిన ప్రచారం కొనసాగుతోంది. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కాసాని చంద్రమోహన్, డాక్టర్ భూక్య ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

### గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ దరఖాస్తుల ప్రక్రియలో సహకరిస్తున్నారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు నమోదుకు ఎన్నికల నిబంధనల ప్రకారం ఫారం-18 ఉపయోగించాల్సి ఉంటుంది. అర్హతకు సంబంధించిన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

### పలు గ్రామాల్లో నమోదు పర్యవేక్షణ

మండలంలోని ఊట్లపల్లి, వేదాంతపురం, కేశప్పగూడెం, జమ్మిగూడెం గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటరు నమోదును పర్యవేక్షించారు. ఊట్లపల్లి నుంచి తెలగారెడ్డి గంగాభవాని--బ్రహ్మాజీ, కోదూరు నాగు, కటుకూరి వెంకటేశ్వరరావు, ప్రభాకర్, బండారి సుబ్బారావు, ఎపుగంటి వీరబాబు, తెల్లం హరిబాబు, గడ్డం పాండు, ఎపుగంటి లలితాదేవి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.జమ్మిగూడెం నుంచి మిద్దెన కొండయ్య, జగపతి, మిద్దెన వెంకటేశ్వరరావు, సూరిబాబు, కేశప్పగూడెం నుంచి సర్పంచ్ బెతి భారతి--రాంబాబు, ముత్యాలరావు, బెతి పుల్లారావు, వేదాంతపురం నుంచి సర్పంచ్ భర్త తోట వెంకటస్వామి, మాజీ సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ ఓటరు నమోదును పర్యవేక్షించారు.

### పట్టభద్రులు సకాలంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి

అశ్వారావుపేటకు చెందిన బీఆర్ఎస్ మాజీ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, గుడవర్తి వెంకటేశ్వరరావు, జుజ్జురపు శ్రీరామమూర్తి, మోహన్, నవీన్, రాంజీ, జక్కం బలరాం, రవి తదితరులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా తమ ఓటరు నమోదును సకాలంలో పూర్తి చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# యువతి అదృశ్యంపై పోలీసుల కేసు నమోదు

**•గుమ్మడవల్లిలో ఘటన.. ఆచూకీ కోసం పోలీసుల గాలింపు**

**•సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి**

భద్రాద్రి కొత్తగూడెం / అశ్వారావుపేట / అక్టోబర్ 3 / అక్షరం న్యూస్ :అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువతి అదృశ్యమైన ఘటనపై అశ్వారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన దేరంగుల నవ్య అక్టోబర్ 2 రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో భర్త శివరాం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### బంధువులు, తెలిసిన ప్రాంతాల్లో గాలింపు



నవ్య ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లతో పాటు తెలిసిన ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అక్టోబర్ 3న అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, యువతి ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు.

### ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలి

నవ్య సుమారు 5 అడుగుల ఎత్తు, ఎరుపు రంగు ఛాయతో ఉండి, ఇంటి నుంచి వెళ్లే సమయంలో పింక్ రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. యువతి ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా గుర్తించిన వారు వెంటనే అశ్వారావుపేట పోలీసులను సంప్రదించి సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609